నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023
NIRMAL
పేజీలు : 8
PAGES


## అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలి

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్
- అధికారులతో సమావేశం

..8లో



ఇచ్చోడ : రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



కొనసాగుతున్న రైల్వే వంతెన పనులు

# శరవేగంగా..

### కొనసాగుతున్న రైల్వే వంతెన నిర్మాణ పనులు

- కేసీఆర్ ప్రభుత్వంలో రూ.57.71 కోట్లు మంజూరు
- ఆదిలాబాద్, తాంసి, తలమడుగు ప్రజల అవస్థలు దూరం

.. మధ్యపేజీలో

**ఆదిలాబాద్‌లో రైల్వే వంతెన** నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదిలాబాద్ పట్టణంలోని తాంసి బస్టాండ్ వద్ద నిర్మిస్తుండగా.. కేసీఆర్ సర్కారు ఇప్పటికే రూ.57.71 కోట్లు మంజూరు చేసింది. మాజీ మంత్రి జోగు రామన్న వంతెన నిర్మాణానికి ఎనలేని కృషి చేశారు. ఈ బ్రిడ్జితో ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షిద్‌నగర్, సందరయ్యనగర్, గాంధీనగర్, తాటిగూడ, రణదేవనగర్, హమాలీవాడ, భాగ్యనగర్, క్రాంతినగర్, జై జవాన్‌నగర్ వాసులు.. తాంసి, తలమడుగు మండలవాసులకు సౌకర్యవంతంగా ఉంటుంది. పట్టణానికి వచ్చేవారికి, వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముకోవడానికి మార్కెట్‌కు వచ్చేవారికి అనుకూలంగా ఉంటుంది. ఖర్చులు తప్పడంతోపాటు సమయం కూడా కలిసొస్తుందని వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

*- ఆదిలాబాద్, డిసెంబర్ 18(నమస్తే తెలంగాణ)*

# ఔట్ సోర్సింగ్ మోసమెవరిది?

మధ్య పేజీలో

### కలెక్టర్ అలాట్‌మెంట్‌ను కాదని ఉన్నఫలంగా వేరే ఏజెన్సీకి ఎందుకిచ్చినట్లు?

- గతంలో ఆదిలాబాద్ బీసీ హాస్టల్‌లోనూ రూ. 16 లక్షలు స్వాహా చేసింది ఇదే 'అక్షర'
- బాగోతం బయటపడడంతో ఏజెన్సీని మార్చే పనిలో యంత్రాంగం
- మరి బాధితుల పరిస్థితి ఏమిటన్నదానిపై స్పష్టత కరువు



బెల్లంపల్లి ఏజెన్సీకి కలెక్టర్ 07-07-2023 తేదీన జారీ చేసిన అలాట్‌మెంట్ లెటర్



**మంచిర్యాల కొత్త కలెక్టరేట్‌లో** ఔట్‌సోరింగ్ ఉద్యోగాల పేరిట లక్షలు దండుకున్న అక్షర ఏజెన్సీ వ్యవహారం ముదురుతున్నది. మొదట బెల్లంపల్లికి చెందిన భీమ్ ఎస్సీ, ఎస్టీ సోషల్ వెల్ఫేర్ సొసైటీకి కాంట్రాక్టు అలాట్ చేయగా, ఆ తర్వాత బదిలీపై వచ్చిన కొందరు అధికారులు ఉన్నఫలంగా 'అక్షర'కు అప్పగించడంతో అక్రమాలకు తావిచ్చినట్లైంది. అగ్రిమెంట్ ప్రకారం 11 మందిని నియమించాల్సి ఉండగా, సదరు ఏజెన్సీ ఉద్యోగాలిచ్చి.. పర్మినెంట్ చేస్తామంటూ ఏకంగా 23 మందిని నియమించి లక్షల్లో వసూళ్లకు పాల్పడింది. చివరకు బాధితులంతా ప్రజావాణిని ఆశ్రయించగా, యంత్రాంగం ఏజెన్సీని మార్చే పనిలో నిమగ్నమైంది. కాగా, ఆ 23 మందిని కొనసాగిస్తారా.. వారికివ్వాల్సిన వేతనాలిస్తారా..? వసూలు చేసిన లక్షలాది రూపాయల మాటేమిటి.. అన్నదానిపై స్పష్టత కరువైంది.

*- మంచిర్యాల, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*




జనవాణి కాలుష్య నివారిణి యాప్‌లో ఫిర్యాదు చేసేందుకు చూపిస్తున్న ఆప్షన్లు

# ఫొటో కొట్టు.. కాలుష్యం పనిపట్టు..

ప్లే స్టోర్‌లో కనిపిస్తున్న జనవాణి కాలుష్య నివారిణి యాప్




### ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసేందుకు అవకాశం

- 'జనవాణి-కాలుష్య నివారిణి' పేరిట యాప్
- ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించనున్న అధికారులు

**రోడ్డుపై చెత్తాచెదారం ఉన్నదా?** ఫ్యాక్టరీల నుంచి వ్యర్థాలు వెలువడుతున్నాయా? ప్లాస్టిక్, ఈ, మెడి వేస్ట్ అధికమయ్యాయా..? చెరువులు, కుంటల్లోకి మురుగు నీరు చేరుతున్నదా..? స్థానిక, మండల, జిల్లాస్థాయి అధికారులకు చెప్పినా స్పందించడం లేదా..? ఇటువంటి సమస్యలకు చెక్ పెట్టడానికి 'జనవాణి కాలుష్య నివారిణి' యాప్‌ను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు(టీఎస్‌పీసీబీ) తీసుకొచ్చింది. దీనిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాక జిల్లా పేరు నమోదు చేయాలి. అనంతరం పొల్యూషన్ టైప్(నీరు, శబ్ధ, గాలి, సాలిడ్ వేస్ట్, మురుగు, వాహన కాలుష్యం, ఇండస్ట్రీయల్ కాలుష్యం, చెత్తను తగలబెట్టడం, నిర్మాణాల కూల్చివేతలకు వ్యర్థాల నిర్వహణ, రోడ్డుపై చెత్తాచెదారం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం) ఇలా రకరకాల అంశాలవారీగా ఫిర్యాదులను ఎంచుకోవాలి. అనంతరం వాటి గురించి క్లుప్తంగా రాసి ఫొటో తీసి మన ప్రాంతం, ఏరియా, లొకేషన్, పిన్‌కోడ్, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ ఎంటర్ చేసి కింద ఉన్న లోడ్ కంప్లయింట్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. అంతే మనం ఇచ్చిన కంప్లయింట్ ఏ అధికారికి చేరాలో వారికి నేరుగా వెళ్లిపోతుంది. వెంటనే వారు స్పందిస్తారు. ఫోన్ ద్వారా, మెయిల్ ద్వారా మిమ్మలను సంప్రదించి సమస్యకు పరిష్కారం చూపిస్తారు.

*- మంచిర్యాల, డిసెంబర్ 18(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని రాంనగర్ అపార్ట్‌మెంట్ సమీపంలో పేరుకుపోయిన చెత్తాచెదారం